
@netifocusnews @focustv
https://epaper.netifocusnews.com
www.netifocusnews.com
TS-18-0006625
FOCUS TELUGU TV అనునిత్యం - ప్రజాపక్షం
# నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
COMPLIMENTARY COPY
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: ఎం. తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | శుక్రవారం, 26 జనవరి 2024 | పేజీలు - 4



## టీపీఎస్సీ ఛైర్మన్‌గా.. మహేందర్‌రెడ్డి

### మాజీ డీజీపీ పేరును ఆమోదించిన గవర్నర్ తమిళిసై

### సభ్యుల నియామకంతో ఇక ఉద్యోగాల భర్తీకి చర్యలు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్,జనవరి25: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్‌గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి నియమితులయ్యారు. మహేందర్ రెడ్డి నియమాకాన్ని గవర్నర్ తమిళిసై ఆమోదించారు. నిబద్దత కలిగిన అధికారిగా ఆయన పేరు తెచ్చుకున్నారు. తన సర్వీసులో ఎక్కడా మచ్చలేకుండా అంచెలంచెలుగా ఆయన డిజిపిస్థాయికి ఎదిగారు. అంతకుముందు టిపిఎస్సీ పదవిలో జనార్థన్ రెడ్డి ఉండగా.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తన పదవికి రాజీనామా చేశారు.

2లో



## 5 గురు సభ్యులు సర్వీస్ కమిషన్‌కు..

### ఛైర్మన్‌తో పాటు ఐదుగురి పేర్లకు గవర్నర్ ఆమోదం

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్,జనవరి25: తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్‌గా మాజీ డీజీపీ ఎం. మహేందర్ రెడ్డితో పాటు మరో అయిదుగురు సభ్యులు నియమితులయ్యారు. ఈ మేరకు గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ఆమోద ముద్ర వేశారు.

## నేడు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ భేటీ

### కేసీఆర్ అధ్యక్షతన ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో నిర్వహణ



నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్,జనవరి25: బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం శుక్రవారం ఉదయం 11 గంటలకు జరుగనుంది. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన ఈ సమావేశం జరుగనుంది. ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రంలో జరుగనున్న ఈ సమావేశానికి లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు హాజరుకానున్నారు. ఈ నెల 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభంకానున్నాయి. ఈ సందర్భంగా పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహంపై ఈ సమావేశంలో ఎంపీలతో కేసీఆర్ చర్చించనున్నారు. తుంటి ఎముక ఆపరేషన్ చేసుకుని కోలుకుంటున్న కెసిఆర్ తన ఫామ్‌హౌజ్‌లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ క్రమంలో అక్కడే సమావేశం ఏర్పాటు చేశారు. మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఎంపిక కావడంతో ఆయన ఎంపి పదవికి రాజీనామా చేశారు. దీంతో బిఆర్ఎస్‌కు ఒక్కసీటు తగ్గింది. ఇవే చివరి సమావేశాలు కావడంతో పాటు, ఏప్రిల్‌లో సార్వత్రిక ఎన్నికలు జరుగనున్నాయి.




## గవర్నర్ కోటాలో రెండు ఎమ్మెల్సీలు

### కోదండరామ్, మీర్ అమీర్ అలీఖాన్ నియామకం

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్,జనవరి25: తెలంగాణలో గవర్నర్ కోటాలో ఇద్దరు ఎమ్మెల్సీలను తమిళిసై సౌందరరాజన్ ఎంపిక చేశారు. ప్రొఫెసర్ కోదండరామ్, మీర్ అమీర్ అలీఖాన్‌ల ఎంపికకు ఆమె ఆమోదం తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గవర్నర్ కోటా ఎమ్మెల్సీలకు సంబంధించి ప్రతిపాదనలు పంపింది. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన ప్రొఫెసర్ కోదండరామ్, సియాసత్ పత్రిక రెసిడెంట్ ఎడిటర్ జావెద్ అలీఖాన్ కుమారుడు మీర్ అమీర్ అలీఖాన్‌లను ఎమ్మెల్సీలుగా ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలకు గవర్నర్ ఆమోదం తెలిపారు. దీంతో ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, అమరుల్లా ఖాన్ పేర్లను గవర్నర్ ఆమోదించారు. వీరిద్దరినీ ఎమ్మెల్సీలుగా నియమిస్తూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. వీరి నియామకానికి గవర్నర్ ఆమోదం తెలుపగా.. గవర్నర్ కార్యాలయం గురువారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రవణ్, మరొకరి పేరును ప్రభుత్వం ప్రతిపాదించగా.. గవర్నర్ తిరస్కరించారు. దాంతో ఆ రెండు స్థానాలు అలాగే ఖాళీగా ఉన్నాయి. ఇప్పుడు ఈ స్థానాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇద్దరు పేర్లను ప్రతిపాదించగా.. గవర్నర్ తమిళిసై ఆమోద ముద్ర వేశారు.

## పట్టభద్ర ఓటర్ల నమోదుపై గురి

### శ్రేణులకు సీఎం రేవంత్ దిశానిర్దేశం



నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్,జనవరి25: గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పార్టీలన్నీ సమాయత్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి తన పార్టీ కార్యకర్తలను అప్రమత్తం చేశారు. తన సందేశాన్ని వారికి అందించారు. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాలకు చెందిన మంత్రులు, కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు, శాసన సభ ఎన్నికల్లో పోటీ చేసిన పార్టీ అభ్యర్థులు, జిల్లా పార్టీ అధ్యక్షులకు రేవంత్ నోట్ పంపారు. ఖమ్మం, నల్గొండ, వరంగల్ శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గంలో నూతన ఓటర్ల నమోదు గడువు ఫిబ్రవరి 6న ముగుస్తున్నందున కొత్త ఓటర్ల నమోదుపై దృష్టి పెట్టాలని రేవంత్ సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించే బాధ్యత మీరు తీసుకోవాలని రేవంత్ ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి అశ్రద్ధ చేయకుండా ఈ కార్యక్రమాన్ని విధిగా చేపట్టాలని రేవంత్ కోరారు. పల్లా రాజేశ్వర రెడ్డి రాజీనామాతో ఈ ఖాళీ ఏర్పడింది.

## ఓటర్లపై ఒత్తిడి తెచ్చే వారిపై కఠిన చర్యలు

### పాడి కౌశిక్ రెడ్డిపై చర్య తీసుకోవాల్సిందే

### జాతీయ ఓటరు దినోత్సవంలో గవర్నర్ తమిళిసై



నేటి ఫోకస్ న్యూస్,హైదరాబాద్,జనవరి25: బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డి తీరుపై రాష్ట్ర గవర్నర్ తమిళి సై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓటర్లను ఉద్దేశించి పాడికౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఓటర్స్ డే సందర్భంగా గవర్నర్ ప్రస్తావించారు. ఓటు వెయ్యకపోతే కుటుంబంతో ఆత్మహత్య చేసుకుంటానన్న పాడి కౌశిక్ వ్యాఖ్యలపై మండిపడ్డ గవర్నర్.. అలాంటి వాళ్లపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించారు. నేషనల్ ఓటర్స్‌డే సందర్భంగా జేఎన్‌టీయూలో నిర్వహించిన సభలో గవర్నర్ మాట్లాడుతూ... ఓటు వేయకపోతే ఆత్మహత్య చేసుకుంటా అని ఓ అభ్యర్థి అన్నారని..

మిగతా2లో

## ఇక దేవుడి నుంచి దేశం దిశగా అభివృద్ధి ప్రస్థానం

### ప్రధాని నరేంద్రమోదీ



నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ,జనవరి25: రైతుల బాగు కోసం తమ ప్రభుత్వం పాటుపడుతుందని, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు సేద్యాన్ని టెక్నాలజీతో అనుసంధానించేందుకు చర్యలు చేపడుతున్నామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. యూపీలో గురువారం పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించారు. దేశ ప్రతిష్టను సమున్నత శిఖరాలకు చేర్చాల్సిన సమయం ఆసన్నమైందని అయోధ్యలో నూతన రామాలయ ప్రారంభోత్సవ వేడుకను ప్రస్తావిస్తూ ప్రధాని పేర్కొన్నారు. మనం దేవుడి నుంచి దేశానికి, రామ్ నుంచి రాష్ట్రానికి పయనం సాగించాలని వ్యాఖ్యానించారు. 2047 నాటికి దేశాన్ని వికసిత్ భారత్‌గా మలచాలన్నదే తమ

మిగతా2లో

# కుటుంబాన్ని చీల్చిందే జగన్ అన్న

- అందుకు సాక్ష్యం నేనూ.. అమ్మ విజయలక్ష్మి
- వైఎస్ విధానాలకు పాతరేసిన జగన్
- నిరుద్యోగులను పట్టించుకోవడం లేదు.. ఉద్యోగాల భర్తీ లేదు
- పోలవరం కట్టకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారు
- బిజెపి గుప్పిట్లో పావుగా మారిన జగన్
- కాకినాడలో ఘాటు విమర్శలు చేసిన ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల



**నేటి ఫోకస్ న్యూస్, కాకినాడ,జనవరి25:** రాష్ట్రాన్ని తన కుటుంబాన్ని చీల్చింది కాంగ్రెస్ అంటూ... జగన్ అన్న పెద్ద పెద్ద మాటలు మాట్లాడారని చెల్లి షర్మిల ఎద్దేవా చేశారు. వైఎస్ కుటుంబం చీలింది అంటే చేతులారా చేసుకున్నది జగన్ అన్న గారే అంటూ చెప్పుకొచ్చారు. దీనికి సాక్ష్యం దేవుడు, దీనికి సాక్ష్యం నా తల్లి వైఎస్సార్ భార్య విజయమ్మ అని వివరించారు. యావత్ కుటుంబం దీనికి సాక్ష్యంగా ఉన్నరని తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పీసీసీ చీఫ్ షర్మిలా రెడ్డి ఈ మేరకు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీసీసీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టాక వైఎస్ షర్మిల తన మార్క్ చూపిస్తున్నారు. సొంత అన్న అని కూడా చూడకుండా సీఎం జగన్‌ను ఏకిపారేస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్, వైసీపీ ప్రభుత్వ పాలనపై పలు విమర్శలు గుప్పిస్తున్నారు. సీఎం జగన్‌పై ఏపీసీసీ చీఫ్ చేస్తున్న ఆరోపణలు, విమర్శలు రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారాయి. తాజాగా అన్న జగన్‌రెడ్డిపై షర్మిల రెడ్డి మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ.. రాష్ట్రాన్ని, తన కుటుంబాన్ని చీల్చిందని పెద్ద పెద్ద మాటలు మాట్లాడారు జగన్ అన్న. దేవుడే గుణపాఠం చెప్తారట. నిజానికి ఆంధ్ర రాష్ట్రం ఇలా అభివృద్ధి లేకుండా దయనీయ స్థితిలో ఉంది అంటే కారణం జగన్ అన్నే. ఇవాళ వైఎస్సార్ కుటుంబం చీలింది అంటే అది చేతులారా చేసుకున్నది జగన్ అన్నే. దీనికి సాక్ష్యం దేవుడు... దీనికి సాక్ష్యం నా తల్లి, వైఎస్సార్ భార్య విజయమ్మ. దీనికి సాక్ష్యం నా యావత్ కుటుంబం. జగన్ మోహన్ రెడ్డి పార్టీ ఇబ్బందిలో ఉంటే.. 18 మంది రాజీనామాలు చేసి జగన్ అన్న వైపు నిలబడితే.... అధికారంలో వచ్చాకా మంత్రులను చేస్తా అన్నారు. ఇవాళ వాళ్ళలో ఎంత మంది మంత్రులుగా ఉన్నారు? వాళ్ళు రాజీనామాలు చేస్తే అమ్మ, నేను వాళ్ళ కోసం తిరిగాం. వాళ్ళ గెలుపు కోసం పాటు పడ్డాం. వాళ్ళను గెలిపించాం. వైసీపీ కష్టాల్లో ఉందని నన్ను పాదయాత్ర చేయమన్నారు. నా ఇంటిని, పిల్లలకు పక్కన పెట్టి... ఎండనక, వాననక రోడ్ల మీదనే ఉన్న. ఆ తర్వాత సమైక్య యాత్ర కోసం అడిగితే ప్రజల బాగు కోసమే కాదా అని ఆ యాత్ర కూడా చేశా. తెలంగాణలో కూడా ఓదార్పు యాత్ర చేశా. ఎప్పుడు అడిగితే అప్పుడు మాట కూడా మాట్లాడకుండా అండగా నిలబడ్డా. ఎందుకు అని అడగకుండా, స్వలాభం చూడకుండా, నిస్వార్థంగా ఏది అడిగితే అది చేశా. గత ఎన్నికల్లో బై బై బాబు అంటూ ఊరూరా తిరిగా. దేశంలోనే మోస్ట్ సక్సెస్ ఫుల్ క్యాంపెయిన్ చేశా. మిమ్మల్ని గెలిపించా. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. ఆ తర్వాత జగన్ మోహన్ రెడ్డి వేరే మనిషిగా మారిపోయాడు. నాకు వ్యక్తిగతంగా అన్యాయం చేసినా కూడా పర్వాలేదు అనుకున్నాను. మంచి ముఖ్యమంత్రి అయితే చాలు.. వైఎస్సార్ పేరు, ఆశయాలను నిలబెడితే చాలు అనుకున్న. ఈ ఐదేళ్లలో ముఖ్యమంత్రితో సహా అందరూ బీజేపీకి బానిసలుగా మారారు. బీజేపీకి ఒక్క ఎమ్మెల్యే లేడు, ఎంపీ లేడు. అయినా ఏపీలో బీజేపీ రాజ్యం ఏలుతుంది. జగన్ ఆయన పార్టీని, రాష్ట్రాన్ని బీజేపీ దగ్గర తాకట్టు పెట్టాడు. ప్రత్యేక హోదా అడగకుండా బానిస అయ్యారు. 5 ఏళ్లలో ఒక్కరోజు కూడా హోదా అడగలేదు. రాష్ట్రంలో ఇప్పుడు హోదా అన్న అంశమే లేదని అంటూ తనదైన శైలిలో జగన్‌పై షర్మిల విరుచుకుపడ్డారు. పోలవరం ప్రాజెక్ట్ వైఎస్సార్ డ్రీమ్ ప్రాజెక్ట్. అంతకు ముందు ఏ ప్రభుత్వాలు చేయని సాహసం వైఎస్సార్ చేశారు. వైఎస్సార్ 2004 లో ముఖ్యమంత్రిగా అయిన 6 నెలల్లో ప్రాజెక్ట్ పనులు మొదలు పెట్టారు. వైఎస్సార్ హయాంలో రూ.4500 కోట్లు ఖర్చు పెట్టి కాలువలు తవ్వించారు. 8 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు, 12 లక్షల ఎకరాల పాత ఆయకట్టు స్థిరీకరణ లక్ష్యం. వైఎస్సార్ మరణించిన తర్వాత...టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు పోలవరం ప్రాజెక్ట్‌ను నిర్లక్ష్యం చేశాయి. కాంగ్రెస్ పార్టీ పోలవరం ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా ఇచ్చింది. బాబు అధికారంలో వచ్చాక అంచనా వ్యయం రూ.30 వేల కోట్లకు పెంచాడే తప్ప ఉపయోగం లేకుండా పోయిందని అన్నారు. వైఎస్సార్ పనితీరు మీలో కన్పిస్తే మీరు వైఎస్సార్ వారసులు అవుతారు. జగన్ ప్రభుత్వంలో వ్యవసాయం దండుగ. వైఎస్సార్ హయాంలో వ్యవసాయం ఒక పండుగ. వైఎస్సార్ పథకాలు ఒక్కటి కూడా అమలు కావడం లేదు. ఇది రైతు రాజ్యం కాదు.. వైఎస్సార్ సుపరిపాలన అంతకన్నా కాదు. ఉద్యోగాలు లేవు.. నోటిఫికేషన్‌లు ఇవ్వరు. 30 వేల టీచర్ ఉద్యోగ పోస్టులు భర్తీ చేయాల్సి ఉండగా నోటిఫికేషన్ లేదు. వైఎస్సార్ ప్రజల మనిషి. ప్రజల మధ్యే బ్రతికాడు. ఇప్పుడు జగన్ ఒక నియంత. పెద్ద పెద్ద కోటలు కట్టుకున్నాడు. ప్రజలకు కనపడరు.. ఎమ్మెల్యేలను కలవరు. మీరా రాజశేఖర్ రెడ్డి వారసులు . వైఎస్సార్ నష్టపోతున్న కంపెనీలను ప్రభుత్వ పరం చేయించారు. మీరు ఉన్న ఆస్తులను అమ్ముతున్నారు. వైఎస్సార్ పేరును చెడగొట్టింది మీరు.. ఎంతో మంది త్యాగాలు చేస్తే మీరు ముఖ్యమంత్రి అయ్యారు. నా అనుకున్న వాళ్ళను అందరినీ దూరం చేశారు. వైఎస్సార్ పాలనకు జగన్ అన్న పాలనకు నక్కకు నాగ లోకానికి ఉన్నంత తేడా ఉందని వ్యాఖ్యలు చేశారు. నేను కాంగ్రెస్ పార్టీలో చేరే ముందు సోనియా గాంధీని కలిశా. వాళ్ళు వైఎస్సార్‌పై పెట్టుకున్న ప్రేమ అభిమానాన్ని చూశా. వైఎస్సార్ ఉంటే కాంగ్రెస్‌కు ఈ పరిస్థితి వచ్చేది కాదు అన్నారు. వైఎస్సార్ కుటుంబంలో జరిగిన అన్యాయానికి కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదు. ఇవన్నీ అర్థం చేసుకున్న తర్వాత నేను కాంగ్రెస్‌తో కలిసి పనిచేసేందుకు ఒప్పుకున్న. నాన్న నాకు నేర్పించింది ప్రజల మధ్య ఉండాలని.. నన్ను కాంగ్రెస్ ఏపీకి వెళ్ళమంటే పని చేయాలని నిర్ణయించు కున్నా. ఇక్కడ బీజేపీ చేస్తున్న తెర వెనుక రాజకీయాలను తెలుసుకున్న. ప్రజలకు జరుగుతుంది అన్యాయం కాబట్టి... నేను ఇక్కడ పని చేయాలని అనుకున్న. ఇది వ్యక్తిగత నిర్ణయం కానే కాదు. నా వ్యక్తిగత నిర్ణయం అయితే... 2019 లోనే నిర్ణయం తీసుకున్న. ఈ నిర్ణయంతో నేను టా÷-గ్గ్÷ట్ అవుతా అని తెలుసు. నన్ను ఎటాక్ చేస్తారని తెలుసు. నా కుటుంబం నిట్ట నిలువునా చీలుతుంది అని తెలుసు. అయినా నేను తీసుకున్న నిర్ణయం ప్రజల కోసమే' అంటూ షర్మిల పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల (జా ÷ూరజీసపత్గి÷జీ) తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. భారతీయ జనతా పార్టీలో జగన్ కీలుబొమ్మగా మారారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీలో బీజేపీకి ఒక్క ఎమ్మెల్యే లేరు, ఎంపీ లేరు కానీ ఇక్కడ బీజేపీ రాజ్యం ఏలుతోందని వైఎస్ షర్మిల ఆరోపించారు. తన స్వార్థం కోసం రాష్ట్రాన్ని పార్టీని బీజేపీ వద్ద జగన్ తాకట్టు పెట్టాడని విరుచుకుపడ్డారు.

## టీపీఎస్‌సీ చైర్మన్‌గా మహేందర్ రెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్,జనవరి25:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి నియమితులయ్యారు. మహేందర్ రెడ్డి నియమాకాన్ని గవర్నర్ తమిళిసై ఆమోదించారు. నిబద్ధత కలిగిన అధికారిగా ఆయన పేరు తెచ్చుకున్నారు. తన సర్వీసులో ఎక్కడా మచ్చలేకుండా అంచెలంచెలుగా ఆయన డిజిపిస్థాయికి ఎదిగారు. అంతకుముందు టిపిఎస్సీ పదవిలో జనార్థన్ రెడ్డి ఉండగా.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తన పదవికి రాజీనామా చేశారు. జనార్థన్ రెడ్డి హయాంలోనే పేపర్లు లీక్ కావటం.. పరీక్షలు వాయిదా పడటం జరిగింది. ఈ క్రమంలోనే కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. కమిషన్‌ను ప్రక్షాళన దిశగా అడుగులు వేసింది. కొత్త కమిషన్ చైర్మన్ పదవికి చాలా మంది దరఖాస్తు చేసుకున్నారు. సమర్థత, భద్రత, విశ్వసనీయత అంశాలను పరిగణలోకి తీసుకుని చైర్మన్ పోస్టుకు మహేందర్‌రెడ్డి పేరును కాంగ్రెస్ ప్రభుత్వం సిఫార్సు చేసింది. ప్రభుత్వ సిఫార్సును గవర్నర్ తమిళిసై ఆమోదిండమంతో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి నియామకం అయ్యారు. కమిషన్ నియామకానికి ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించగా చైర్మన్ పదవి కోసం 50 మంది సభ్యుల కోసం 321 మంది దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి నిర్మలతో కూడిన స్క్రీనింగ్ కమిటీ దరఖాస్తులను పరిశీలించింది. టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా విశ్రాంత ఐపీఎస్ అధికారి మాజీ డీజీపీ మహేందర్‌రెడ్డిని ప్రతిపాదిస్తూ గవర్నర్ తమిళిసైకు ఫైల్ పంపారు. ఈ నిర్ణయానికి గవర్నర్ ఆమోదం తెలపడంతో టీఎస్ పీఎస్సీ నూతన చైర్మన్ గా మహేందర్ రెడ్డి నియామకం ఖరారైంది. గత ప్రభుత్వ హయాంలో ప్రశ్నాపత్రాలు లీక్ కావడం, పరీక్షల నిర్వహణలో బోర్డు విమర్శల పాలయింది. మళ్లీ మళ్లీ పరీక్షలు నిర్వహించడం వల్ల నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ క్రమంలో యూపీఎస్సీ తరహాలో టీఎస్ పీఎస్సీని ప్రక్షాళన చేస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చింది. అందుకు అనుగుణంగా కమిషన్ మొత్తాన్ని ప్రక్షాళన చేసి కొత్త బోర్డును నియమించి పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చేపట్టేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. నిబంధనల ప్రకారం బోర్డులో చైర్మన్, 10 మంది సభ్యులు ఉండాలి. ప్రస్తుతం ఇద్దరు సభ్యులు మాత్రమే ఉన్నారు. చైర్మన్ పదవితో పాటు 8 మంది సభ్యుల పోస్టులు ఖాళీగా ఉండగా.. చైర్మన్ గా మహేందర్ రెడ్డిని నియమించారు. ఇక, బోర్డులో కీలకమైన కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ పోస్టుకు నిబంధనల ప్రకారం ఇతర రాష్ట్రాలకు చెందిన, తెలంగాణ ఐఏఎస్ ను ఈ పోస్టులో నియమించాల్సి ఉంటుంది. గతంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ గా పని చేసిన ఐఏఎస్ అధికారి సంతోష్.. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్‌గా నియమితులయ్యారు. అప్పటి నుంచి ఈ పోస్టు ఖాళీగా ఉంది. చైర్మన్ గా మహేందర్ రెడ్డి నియామకం ఖరారైన నేపథ్యంలో ఇక సభ్యుల నియామకంపై దృష్టి సారించనుంది. కొత్త బోర్డు సభ్యులను నియమించిన తర్వాతే పోటీ పరీక్షలు నిర్వహించాలని సర్కార్ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇతర రాష్ట్రాల పబ్లిక్ సర్వీసు కమిషన్ అనుసరిస్తున్న విధి విధానాలను అధ్యయనం చేసేందుకు ఉన్నతాధికారుల కమిటీని ఏర్పాటు చేశారు. కేరళ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మెరుగైన విధానాలను కమిటీ అధ్యయనం చేసింది. కొన్ని రాష్ట్రాల పబ్లిక్ సర్వీసు కమిషన్ల పనితీరును పరిశీలించ నుంది. తర్వాత అధ్యయన నివేదిక సభ్యులు ప్రభుత్వానికి అందజేయనున్నారు. ఇటీవలే యూపీఎస్సీ చైర్మన్‌ను కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. పోటీ పరీక్షల నిర్వహణ పారదర్శకంగా నిర్వహించేందుకు సలహాలను కోరారు. కొత్త బోర్డు నియమించిన వెంటనే ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేసే అవకాశం ఉంది. గ్రూప్-2 పరీక్షలతో ఇప్పటి వరకు పరీక్షల తేదీలు ప్రకటించని నోటిఫికేషన్లకు షెడ్యూల్ ప్రకటించనుంది.

## సర్వీస్ కమిషన్‌కు ఐదుగురు సభ్యులు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్,జనవరి25:** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా మాజీ డీజీపీ ఎం. మహేందర్ రెడ్డితో పాటు మరో అయిదుగురు సభ్యులు నియమితులయ్యారు. ఈ మేరకు గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ఆమోద ముద్ర వేశారు. ఆయనతో పాటు టీఎస్పీఎస్సీ సభ్యులుగా ఐఏఎస్ అధికారి అనిత రాజేంద్ర, పాల్వాయి రజిని కుమారి, అమీర్ ఉల్లా ఖాన్, యాదయ్య, వై. రామ్మోహన్ రావులను నియమించారు. సభ్యుల నియామకాలు భర్తీ చేసేందుకు ప్రభుత్వం అర్హత గల వారి నుంచి దరఖాస్తులు స్వీకరించింది. వీటిని పరిశీలించిన సర్కార్.. మహేందర్ రెడ్డి పేరును ఖరారు చేసింది. సభ్యుల నియాకం కూడా పూర్తి కావడంతో త్వరలోనే కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వచ్చే అవాకశముందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మహేందర్ రెడ్డితోపాటు సభ్యులుగా అనితా రాజేంద్ర (రిటైర్డ్ ఐఏఎస్), పాల్వాయి రజిని కుమారి, అమీర్ ఉల్లా ఖాన్, యాదయ్య, వై రామ్మోహన్ రావులను నియమించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారం టీఎస్పీఎస్సీ ప్రతిష్టను దెబ్బ తీసింది. దీనిపై సిట్ విచారణ సైతం జరిగింది. గ్రూప్ 1 పరీక్ష మూడుసార్లు రద్దు కావడంతో నిరుద్యోగులకు కమిషన్ మీద నమ్మకం పోయింది. మొత్తం 20 పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు లీక్ కావడంతో వాటన్నింటినీ రద్దు చేసింది. హైకోర్టులో కేసు నడిచింది. ఇందుకు బాధ్యులైన వారు జైలు పాలయ్యారు. పలువురు నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ప్రభుత్వం మారిన వెంటనే అప్పటి చైర్మన్ జనార్దన్ రెడ్డి, సభ్యులు తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సీఎం రేవంత్ రెడ్డి పరీక్షలను పారదర్శకంగా, కట్టుదిట్టంగా నిర్వహించాలని భావించారు. కమిషన్ చైర్మన్ బాధ్యతలను విశ్రాంత ఐపీఎస్‌కు అప్పగించాలని నిర్ణయించారు. ఇందుకోసం చైర్మన్, సభ్యుల నియామకాలకు ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించింది. చైర్మన్ పదవి కోసం సుమారు 50 మంది దరఖాస్తు చేసుకున్నారు. చివరికి మాజీ డీజీపీ మహేందర్‌రెడ్డిని ప్రభుత్వం ఖరారు చేసి గవర్నర్ కు పంపింది. ఇవాళ గవర్నర్ తమిళిసై ఆమోద ముద్ర వేసింది. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం కిష్టాపురం గ్రామంలోని ఓ మధ్యతరగతి వ్యవసాయ కుటుంబంలో 1962 డిసెంబర్ 3న జన్మించిన మహేందర్ రెడ్డి 1986 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. కిష్టాపురంలోని ఏకోపాధ్యాయ పాఠశాలలోనే ఆయన బాల్య విద్య సాగింది. రామగుండం ఏఎస్పీగా, నిజామాబాద్, కర్నూలు ఎస్పీగా పనిచేశారు. ఐదేళ్లపాటు ఎన్పీఏలో బాధ్యతలు నిర్వర్తించారు. చంద్రబాబు హయాంలో ఏర్పాటైన సైబరాబాద్ కమిషనరేట్‌కు మొదటి కమిషనర్‌గా విధులు నిర్వహించి అనేక సంస్కరణకు శ్రీకారం చుట్టారు. ఆ తర్వాత గ్రేహౌండ్స్, పోలీసు కంప్యూటర్స్ విభాగాల్లోనూ పనిచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక హైదరాబాద్ కమిషనర్‌గా నియమితులయ్యారు. స్నేహపూర్వక పోలీసింగ్ పేరుతో అనేక ప్రయోగాలు చేయడంతో పాటు పోలీస్ స్టేషన్లను ఆధునీకీకరించడంలో తనదైన భూమిక పోషించారు. 2017 నవంబర్‌లో తెలంగాణ డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన మహేందర్ రెడ్డి 2022 డిసెంబర్ వరకు ఆ పదవిలో కొనసాగారు.

## ఓటర్లపై ఒత్తిడి తెచ్చే వారిపై కఠినచర్యలు

(మొదటిపేజీ తరువాయి..)

ఎలక్షన్ కమిషన్ అలాంటి వాళ్లపై చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్లను ఎవరూ ఒత్తిడి చేయవద్దన్నారు. ఓటుశాతం పెరగడానికి ప్రకటనలు ఒక్కటే ఉపయోగపడవు అనేది ఈసీ ఆలోచన అని చెప్పుకొచ్చారు. ఓట్ మోస్ట్ పవర్ ఫుల్ ఆయుధమని.. డెమొక్రసీ బతకాలి అంటే ఓటు వేయాలని స్పష్టం చేశారు. మంచి అభ్యర్థిని ఎన్నుకుంటే మంచి పాలన అందుతుందని... ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని గవర్నర్ కోరారు. ఓటు వేయడం అందరి హక్కు అని గవర్నర్ అన్నారు. స్టేట్ సెంట్రల్ ఎలక్షన్ కమిషన్‌కు మధ్య వారధిగా ఉండటం తన బాధ్యత అని చెప్పుకొచ్చారు. సాధారణ ఎన్నికలను విజయవంతంగా జరిపినందుకు శుభాకాంక్షలు తెలిపారు. తొలిసారి హోం ఓటింగ్ మంచి పరిణామమన్నారు. ఓటింగ్ రోజు సెలవు సరదా కోసం కాదని యువత గుర్తించుకోవాలన్నారు. ఓటు హక్కు వినియోగం అనేది యుద్ధంలో పాల్గొన్నట్లు అనుకోవాలని.. ఓటర్ మార్క్ ప్రౌడ్‌గా ఫీల్ అవ్వాలన్నారు. నేను నోటా ఓటుకు వ్యతిరేకం అని కూడా గవర్నర్ స్పష్టం చేశారు. బరిలో ఉన్న ఎవరో ఒకరిని యువత ఎన్నుకోవాలని గవర్నర్ తమిళి సై సూచించారు.

## ఇక దేవుడి నుంచి దేశం దిశగా అభివృద్ధి ప్రస్థానం

(మొదటిపేజీ తరువాయి..)

లక్ష్యమని స్పష్టం చేశారు. యూపీ శరవేగంగా అభివృద్ధి చెందకుండా అభివృద్ధి చెందిన భారత్‌ను ఆవిష్కరించలేమని అన్నారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించి చాలా కాలమైనా అభివృద్ధి కొన్ని ప్రాంతాలకే పరిమితమైందని దేశంలోని చాలా భాగం అభివృద్ధికి దూరంగా ఉందని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. పాలకుల అలక్ష్యంతో అధిక జనాభా కలిగిన యూపీ అభివృద్ధిని విస్మరించారని దుయ్యబట్టారు. పశ్చిమ యూపీలో ఈరోజు రూ. 19,000 కోట్ల విలువైన అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని అన్నారు. రైల్వేలు, హైవేలు, పెట్రోలియం పైప్‌లైన్‌లు, వాటర్ సప్లై ప్రాజెక్టుల అప్‌గ్రేడ్‌తో పాటు మెడికల్ కాలేజీలను ప్రారంభించుకుంటున్నామని చెప్పారు. యమున, రామ్‌గంగా నదుల ప్రక్షాళన ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయని అన్నారు.

## పోలీసులకు సేవా పతకాలు

- తెలుగు రాష్ట్రాల పోలీసులకు పురస్కారాలు
- దేవేంద్రసింగ్ చౌహాన్, సౌమ్యా మిశ్రాలకు చోటు



**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ,జనవరి25:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీసు, ఫైర్ సర్వీస్, హోంగార్డ్, సివిల్ డిఫెన్స్ అధికారులకు కేంద్ర హోం శాఖ వివిధ పోలీసులు పతకాలను ప్రకటించింది. దేశవ్యాప్తంగా 1132 మందికి గ్యాలంట్రీ పతకాలు అందజేయనుంది. ఈ మేరకు అవార్డుల జాబితాను విడుదల చేసింది. ఇందులో 275 మందికి పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ, ఇద్దరికి ప్రెసిడెంట్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ, 102 మందికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు, 753 మందికి పోలీసు విశిష్ట సేవా పతకాలను ప్రకటించింది. వీరిలో తెలంగాణ నుంచి 20 మందికి పతకాలు దక్కాయి. అందులో రాష్ట్రానికి 6 గ్యాలెంటరీ, 12 ఉత్తమ ప్రతిభ, 2 రాష్ట్రపతి అవార్డులు ఉన్నాయి. సీనియర్ పోలీసు అధికారి దేవేంద్ర సింగ్ చౌహాన్, అదనపు డీజీ సౌమ్య మిశ్రాకు రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు దక్కాయి. అదేవిధంగా రాష్ట్రానికి చెందిన ఐదుగురు కానిస్టేబుళ్లు, ఒక ఏఆర్ ఎస్సై, 12 మంది అధికారులు విశిష్ట సేవ పతకాలు లభించాయి. వీరితోపాటు ఇద్దరు జైళ్ల శాఖ అధికారులు ప్రెసిడెంట్ మెడల్స్ అందుకోనున్నారు. ఇక ఉత్తమ ప్రతిభ కేటగిరీలో ఆంధ్రప్రదేశ్‌కు 9 అవార్డులు దక్కాయి.ఈ పురస్కారాల్లో తెలుగు రాష్ట్రాల్లో 29 మందికి పతకాలు దక్కాయి. తెలంగాణ నుంచి 20 మంది.. ఏపీ నుంచి 9 మందికి పతకాలు ప్రకటించారు. ఏపీలో 9 మందికి పోలీస్ విశిష్ట సేవా పతకాలు ఇవ్వనున్నారు. తెలంగాణ నుంచి ఆరుగురు మెడల్ ఫర్ గ్యాలంట్రీ, ఇద్దరు రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు, 12 మంది పోలీస్ విశిష్ట సేవా పతకాలు అందుకోనున్నారు. తెలంగాణ అదనపు డీజీలు సౌమ్యా మిశ్రా, దేవేంద్ర సింగ్ చౌహాన్ లకు రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు వరించాయి. గ్యాలంట్రీ పతకాలు దక్కించుకున్న 277 మందిలో అత్యధికంగా జమ్మూ కశ్మీర్ నుంచి 72 మంది పోలీసులు, ఛత్తీస్ గఢ్ నుంచి 26 మంది, ఝార్ఖండ్ నుంచి 26, మహారాష్ట్ర నుంచి 18 మంది ఉన్నారు. సీఆర్పీఎఫ్ (అఖీఖఈ) నుంచి 65 మంది, సశస్త్ర సీమాబల్ నుంచి 21 మందికి ఈ పురస్కారాలు వరించాయి. అలాగే, లెఫ్ట్ వింగ్ తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో విధులు నిర్వరిస్తోన్న 119 మంది, జమ్మూ కశ్మీర్ లో పని చేస్తోన్న 133 మంది మెడల్స్ దక్కాయి.

## గణతంత్ర వేడుకలకు సర్వం సిద్ధం

- ఢిల్లీలో భారీగా భద్రతా ఏర్పాట్లు

**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ,జనవరి25:** శుక్రవారం 75వ గణతంత్ర వేడుకలకు సర్వం సిద్ధమైంది. న్యూఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో రిపబ్లిక్ డే పరేడ్ జరగనుంది. పరేడ్ లో సాయుధ బలగాలకు చెందిన 3 శాఖల బృందాలు చేసే కవాతు, ఆయుధాలు, సైనిక పరికరాల ప్రదర్శనలు, మోటార్ సైకిల్ విన్యాసాలు నిర్వహించనున్నారు. ఉదయం 10:30 గంటలకు విజయ్ చౌక్ నుంచి కర్తవ్య పథ్ వరకూ పరేడ్ సాగనుంది. ఈ ఏడాది గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ను ఆహ్వానించారు. 72 వేల మంది పరేడ్ తిలకించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. 42 వేల సీట్లను సాధారణ పౌరులకు కేటాయించారు. ఈ ఏడాది 'వీక్షిత్ భారత్', 'భారత్ లోక్ తంత్రకి మాతృక' థీమ్ గా ప్రకటించారు. ఇది ప్రజాస్వామ్యాన్ని పెంపొందించే దిశగా భారత దేశ పాత్రను నొక్కి చెబుతోంది. మరోవైపు, వేడుకల కోసం భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఢిల్లీలోని 11 జోన్లలో 11 మంది డీసీపీలు, 8 వేల మంది పోలీసులు పహారా కాస్తున్నారు. ఏటా గణతంత్ర వేడుకులకు భారీగా భద్రతా ఏర్పాట్లు చేయనున్నారు. రైల్వే స్టేషన్లు, ఎయిర్‌పోర్టులు కూడళ్లలో తనిఖీలు ముమ్మరం చేశారు.



## హైకోర్టుకు వంద ఎకరాలు ఎలా ఇస్తారు

### మీడియాతో చిట్‌చాట్‌లో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్,జనవరి25:** హైకోర్టు నూతన భవన నిర్మాణానికి కాంగ్రెస్ సర్కార్ స్థలం కేటాయించడాన్ని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ తప్పుపట్టారు. హైకోర్టు భవన నిర్మాణానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తుండటంపై కేటీఆర్ స్పందించారు. గురువారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. మేము సచివాలయం కడితే అభ్యంతరం చెప్పారు. కొత్త అసెంబ్లీ కడతామంటే వద్దు అన్నారు. కానీ వాళ్లు వంద ఎకరాల్లో హైకోర్టు కడతామని అంటున్నారు. మరి దీన్ని ఏమంటారు. ప్రభుత్వం వద్ద నిధులు లేవు అంటున్నారు... మరి సీఎంకు కొత్త క్యాంప్ కార్యాలయం కడుతున్నారు.. అవసరమా? అంటూ ప్రశ్నలు సధించారు. సీఎంలు మారినప్పుడల్లా కొత్త క్యాంప్ కార్యాలయాలు కడతారా అని నిలదీశారు. రైతు భరోసా ఇస్తున్నట్లు రేవంత్ రెడ్డి దావోస్‌లో పచ్చి అబద్ధం చెప్పారని మండిపడ్డారు. అబద్ధం చెప్పిన సీఎం తెలంగాణ రైతులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రేపు కేసీఆర్ పార్లమెంటరీ సమావేశం పెట్టారని.. గాయం తర్వాత కేసీఆర్ మొదటి సమావేశం నిర్వహిస్తున్నారన్నారు. 27 తెలంగాణ భవన్‌లో మైనార్టీ సెల్ సమావేశం ఉంటుందన్నారు. శనివారం నుంచి అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్ష సమావేశాలు ఉంటాయన్నారు. గ్రామ పంచాయితీ భవనాలు ప్రారంభం చేయకుండా ప్రభుత్వం ఆపుతోందని మండిపడ్డారు. సర్పంచ్‌ల మనోభావాలను దెబ్బ తీస్తోందన్నారు. దమ్ముంటే ఎన్నికలు పెట్టాలని లేదంటే ఉన్న సర్పంచ్‌లకు పొడిగింపు ఇవ్వాలన్నారు. 80 శాతం బీఆర్ఎస్ సర్పంచ్‌లే ఉన్నారని ప్రభుత్వం దురాలోచనలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దౌల్తాబాద్ మండల సర్వసభ్య సమావేశంలో సీఎం సోదరుడు తిరుపతి రెడ్డి ఏ హోదాలో కూర్చున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వానికి సలహాదారులు ఉండొద్దని గతంలో కోర్టుకు వెళ్లిందే రేవంత్ రెడ్డి అని గుర్తుచేశారు. మున్సిపాలిటీల్లో అవిశ్వాసాలు పెట్టిన చోట విప్ జారీ చేశామని.. విప్ ధిక్కరిస్తే చర్యలు తప్పవని కేటీఆర్ హెచ్చరించారు. రైతుబంధు అడిగితే చెప్పుతో కొడుతామని మంత్రులు అంటున్నారు. లేని రైతు భరోసా గురించి మాట్లాడడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే. రేవంత్ రెడ్డి 45 రోజుల్లో సాధించింది ఢిల్లీ పర్యటనలు మాత్రమే. తెలంగాణ పరిపాలన ఢిల్లీ నుంచి జరుగుతుంది. సీఎంకు కొత్త క్యాంపు కార్యాలయం ఎందుకో ప్రజలకు చెప్పాలి. ప్రభుత్వాన్ని రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు అమలు చేసేలా వెంటపడుతాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఎంపీ స్థానాల వారిగా నిర్వహించిన సమావేశాలు విజయవంతం అయ్యాయని కేటీఆర్ తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గాల సన్నాహక సమావేశాల్లో కార్యకర్తలు మంచి ఫీడ్ బ్యాక్ ఇచ్చారు. త్వరలో 30 వేల మంది సోషల్ మీడియా కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తాం. స్వల్ప ఓట్ల తేడాతో 14 అసెంబ్లీ స్థానాలను కోల్పోయాం. కాంగ్రెస్ ప్రభుత్వంపై స్వల్ప కాలంలోనే తీవ్ర వ్యతిరేకత వచ్చింది. కాంగ్రెస్ చెప్పిన మాటలను ప్రతిపక్షంగా గుర్తు చేస్తున్నాం. కేసీఆర్‌పై కుట్ర పన్నేందుకు 2 జాతీయ పార్టీలు ఏకమయ్యాయి. అందులో భాగంగానే ఆదానీతో రేవంత్ రెడ్డి జత కట్టారు. ఆదానీ సంస్థలతో ఇప్పుడు ఎలా ఒప్పందాలు చేసుకున్నారని కేటీఆర్ ప్రశ్నించారు. దుబాయ్ జైల్లో మగ్గుతున్న నలుగురు సిరిసిల్ల వాసులు త్వరలో విడుదలవుతారని కేటీఆర్ తెలిపారు. 2009 నుంచి వారి విడుదల కోసం ప్రయత్నిస్తున్నాను. 17 ఏండ్ల తర్వాత నలుగురు సిరిసిల్ల వాసులు వస్తున్నారని చెప్పారు. గజ్వేల్‌లో గెలిచిన కేసీఆర్ ఇప్పటికీ వరకు ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయలేదు. కొద్దిరోజుల క్రితం ఫాంహౌస్ బాత్రూమ్‌లో కేసీఆర్ జారి పడటమే అందుకు ప్రధాన కారణం. అనారోగ్యం కారణంగా ఇప్పటి వరకు కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయలేదు. త్వరలోనే కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు. అందుకోసం మంచి ముహూర్తం చూసి తేదీ నిర్ణయిస్తారని వెల్లడించారు. త్వరలో కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకార తేదీ ఉంటుందని ప్రకటించారు. అలాగే ఫిబ్రవరి 17న తన బర్త్ డే రోజున కేసీఆర్ తెలంగాణ భవన్‌కు వస్తారని కేటీఆర్ వెల్లడించారు. ఎంపీలుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు పోటీ చేస్తారంటూ జోరుగా ప్రచారం జరుగుతోంది. అయితే ఈ వార్తలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్లారిటీ ఇచ్చారు. అదంతా ఫేక్ అని.. ఇందులో ఎలాంటి వాస్తవం లేదని కేటీఆర్ కొట్టిపారేశారు. తమకైతే ఎంపీగా పోటీ చేసే ఆసక్తి లేదని కుండబద్దలు కొట్టేశారు. కేసీఆర్ పోటీ విషయంపై మాత్రం క్లారిటీ ఇవ్వలేదు.

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం ధర్మాపూర్ లో కోటి లింగాల గుడిలో పటేల్ ఆధ్వర్యంలో నాగనపల్లి శివ భక్తులు మధుకర్ రెడ్డి కిష్టారెడ్డి మోహనరెడ్డి బసంతి మోహన్ మరియు వీరేశం మహేష్ పటేల్ గారు శివ మాల ధారణ 41 రోజులు మండలదీక్ష గా వేయడం జరిగింది

– ఫోకస్ న్యూస్ పి. మధుకర్ రెడ్డి



# సంపాదకీయం

## రాజకీయ అవినీతిపై చర్చించాలి !

స్వాతంత్ర్యానంతరం ప్రజాస్వామ్య ఫలాలు అందరికీ అందడం లేదు. నేటికీ పేదలు అంటూ మాట్లాడు కోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ధనవంతులు మరింత ధనవంతులుగా మారుతున్నారు. పేదలు మరింత పేదలుగా మారుతున్నారు. పాలకుల తీరువల్ల ప్రజలకు బతకడం కూడా కష్టంగా మారుతోంది. పన్నులు హేతుబద్దత లేకపోవడం వల్ల ఇబ్బడిముబ్బడిగా పన్నులు చెల్లించాల్సి వస్తోంది. పన్నులు రూపంలో వస్తున్న డబ్బులను పేదల పేరు చెప్పి పందేరం చేస్తున్నారు. ఏటా గణతంత్ర దినోత్సవ కార్యాక్రమాల సందర్భంగా అట్టహాసాలు చేస్తున్నా...ప్రజల జీవనంలో మార్పులు కానరావడం లేదు. ప్రజలంతా తమకాళ్లమీద తాము నిలబడేలా పాలన సాగడం లేదు. ఏటా గణతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకుంటూ.. సభలూ సమావేశాలు, ర్యాలీలు తీస్తున్నారు. ప్రధానంగా రాజకీయ పార్టీల అవినీతి, పాలకుల అవినీతి తదితర అంశాలపై ఈ గణతంత్రం సందర్భంగా చర్చించుకోవాలి. ప్రలోభ నాయకులు నిరంతరంగా అధికారాన్ని అడ్డం పెట్టుకునే ఆగత్యం ఉండదు. అలాగే కుటుంబంలో ఒక్కరికి ఒకే పదవి అన్నది కూడా రావాలి. వారసత్వ రాజకీయాలను అడ్డుకోవాలి. ఇది ఏ స్థాయిలో ఉన్నా మొగ్గలోనే తుంచేయాలి. ఈ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశంలోని యువత, మేధావులు దీనిపై చర్చచేయాలి. అలాగే రాజకీయ నాయకుల అవినీతిపై తక్షణం విచారణ జరగాలి. రాజకీయాలను, పాలనను అడ్డం పెట్టుకుని కోట్లు గడిస్తున్న నాయకులకు కనీస శిక్షలు కూడా పడడం లేదు. అవినీతికి సంబంధించి ఆధారాలు దక్కడం లేదు. ఇవన్నీకూడా చర్చ చేయాలి. వేలకోట్లు సంపాదిస్తున్న వారంతా మహా నేతాలుగా చలామణి అవుతున్నారు. ఇకపోతే రాష్ట్రాల్లో నేతలు అవినీతికి పాల్పడితే కఠినచర్యలు తీసుకునే కేంద్రప్రభుత్వం ఉండాలి. కేంద్రంలో అవినీతి జరిగితే కూడా నేతలను తక్షణం విచారించే రాజ్యాంగ వ్యవస్థను లేదా లోక్‌పాల్‌ను తీసుకుని రావాలి. ఎప్పటి కప్పుడు సంస్కరణలు చేసుకుంటూ..రాజ్యాంగాన్ని సవరించుకుంటున్న మనం ఈ విషయంలో కూడా సవరణలకు పూనుకోవాలి. ప్రాంతీయ పార్టీల పాలనలో ఎక్కువ శాతం అవినీతికి ఆస్కారం ఏర్పడింది. అలాంటి వారి పనిపట్టే వ్యవస్థ ఉండాలి. రాజకీయపార్టీల నేతల అవినీతిపై సత్వర విచారణకు సుప్రీం సూచించినా అడుగు ముందుకు పడడం లేదు. అవినీతి కేసులు ఉన్నా ముఖ్య మంత్రులుగా, మంత్రులుగా చలామణి అవుతున్నారు. రాజకీయ అవినీతిని నిరోధించేలా రాజ్యాంగ సంస్కరణలకు శ్రీకారం చుడితేనే మన గణతంత్రానికి అర్థం ఉంటుంది. మన ప్రజాస్వామ్యం బలపడు తుంది. ఏటా ఓటరు దినోత్సవం జరుపుకుంటున్నాం. గణతంత్ర దినోత్సవానికి ముందు రోజు అంటే జనవరి 25న ఓటరు దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. మరునాడు 26న గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటు న్నాం. ఈ రెండు భారత ప్రజాస్వామ్యంలో అంత్యంత ముఖ్యమైనవి. ఈ రెండు ఎంతమేరకు సత్ఫలితాలు ఇస్తున్నాయో ప్రజలు,మేధావులు చర్చించుకోవాల్సిన అవసరం ఏర్పడింది. ఓటరు దినోత్సవాన ఎన్ని ప్రకటనలు గుప్పించినా నేటికీ పక్కాగా ఓటు నమోదు కార్యక్రమాలు జరగడం లేదు. నిరంతరంగా ఒక్కరే ఎంపిగా, ఎమ్మెల్యేగా లేదా మరే ఇతర పదవిలో కొనసాగే హక్కు లేకుండా సంస్కరణలు రావాలి. అలాగే పర్మినెంట్ ఓటర్ ఐడి కార్డు నంబర్ ఉండాలి. దీంతో దొంగ ఓట్లకు స్వస్తి చెప్పవచ్చు. ఈ రెండు అంశాలను ప్రజలు,మేధావులు విస్తృతంగా చర్చించాలి. ఓటర్ల నమోదు మొదలుకుని దొంగ ఓట్ల వరకు అనేక అనర్థాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఓటు వేసేందుకు వెళ్లే వరకు ఓటు ఉంటుందో లేదో తెలియడం లేదు. ఎన్నికల సంస్కరణలను ఆషామా షీగా కాకుండా పక్కాగా అమలు చేస్తేనే మంచిది. స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగ వ్యవస్థగా ఉన్న ఎన్నికల సంఘం ఈ మధ్య అనేక వివాదాల్లో చిక్కుకుంటోంది. విపరీతమైన అధికారాలు కలిగి ఉన్నా సమర్థత ప్రదర్శించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికలు ప్రాణప్రదమైనవి. ఓటర్ల జాబితాలు ఎంత స్వచ్ఛంగా, దోషరహితంగా ఉంటే ఎన్నికలు అంత సవ్యంగా జరుగుతాయి. కానీ ఇప్పుడదే వివాదంగా మారింది. ఓటర్ల నమోదు, తొలగింపు ఓ ప్రహసనంగా మారంది. పక్కా కార్యాచరణ జరగడం లేదు. శేషన్ లాగా బూజు దులిపి హంటర్ చేతబట్టిన వారు తరవాతి కాలంలో రాలేదు. ఓటర్ల నమోదు, తొలగింపు, నిర్వహణ అంతా వివాదాల్లో నడుస్తోంది. ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్ప క్షపాతంగా నిర్వహించడం ఈ సంస్థ నైతిక బాధ్యత. ఓటర్ల జాబితాలలో అనేక అవకతవకలు బయటపడుతున్నా పట్టించుకోవడం లేదు. ఎన్నికల కమిషన్ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి పైనా, రాష్ట్రప్రభుత్వ సిబ్బంది పైనా ఆధారపడి చర్యలు తీసుకోవలసి ఉంటుంది. రాష్ట్ర అధికారులు సహజంగానే అధికారపార్టీకి విధేయంగా ఉంటారు. అటువంటప్పుడు అధికారపార్టీ బుద్ధిపూర్వకంగా రకరకాల ఎన్నికల అక్రమాలకు ఒడిగట్టితే వాటిని ఎన్నికల కమిషన్ ఏవిధంగా నివారించగలదనే సందేహం కలుగుతోంది. ఇక గణతంత్ర దినోత్సవానికి వస్తే రాజ్యాంగం నిర్ణేతలు మన నేతల వక్రబుద్దిని ముందే ఊహించినట్లు లేదు. బహుశా దేశంలో ఇలాంటి నేతలు పుట్టుకుని వస్తారని ఊహించ ఉండలేదు. అందుకే ఎన్నికల అక్రమాల్లో ఆరితేరిన వారంతా పాలకులుగా మారుతున్నారు. ఓట్లను కొనుగోలు చేయడం ఎలాగో నేర్చుకున్నారు. తమకు అనుకూలమైన ఎన్నికల అధికారులను, పోలీస్ అధికారులను అడ్డం పెట్టుకుని ఓట్లను వేయించుకుని ఎన్నికవుతున్నారు. ఇలాంటి అక్రమాలకు చెక్ పెట్టేలా సమర్థ వ్యవస్థను కూపొందించు కోవాలి.

# జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేక సమావేశం నిర్వహించాలి

● గాదె రమేశ్ ఎం జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు

**నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిది.జనవరి 25):** జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేక సమావేశం నిర్వహించాలని మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ప్రభుత్వాన్ని కోరారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో గురువారం ఉమ్మడి మహబూబ్నగర్ మాదిగ జర్నలిస్టుల ఫోరం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు నిర్వహించిన పాత్ర వెలకట్టలేదన్నారు.రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారులకు వచ్చిన పార్టీలు మాటలు చెప్పాయే కానీ చేతల్లో ఒక్క అడుగు ముందుకు వేయలేదన్నారు.సుమారు 30 సంవత్సరాల పైగా జర్నలిస్టులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అనేక ఉద్యమాలు చేస్తున్నారని అన్నారు. కానీ పాలకులు మాత్రం ఎన్నికల ముందు హామీలు ఇస్తూ అధికారంలోకి రాగానే వాటిని దొంగలు తొక్కేస్తున్నారని విమర్శించారు.ఇల్లు,ఇళ్ల స్థలాలు ఇవ్వాలని జర్నలిస్ట్ యూనియన్లు డిమాండ్ చేస్తున్న ఎక్కడ కూడా గుంటెడ్ జాగ ఇచ్చిన సందర్భం లేదన్నారు.ప్రభుత్వం ఇచ్చిన హెల్త్ కార్డులు కూడా పనిచేయకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న జర్నలిస్టులు చేసి వైద్యం తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా కేంద్రాలలో ఏర్పాటుచేసిన వెల్నెస్ సెంటర్లో పూర్తిస్థాయి వైద్యం అందట్లేదని ఆయన విమర్శించారు.సంక్రాంతి పండుగ తర్వాత జర్నలిస్టుల కోసం మీటింగ్ ఏర్పాటు చేస్తానని సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇప్పటివరకు దాని ఊసేత్తడం లేదని లేదన్నారు. తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ గా మాదిగలకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రస్తుత ప్రభుత్వంలో మాదిగలకు సరైన ప్రాతినిధ్యం దక్కేలా ప్రభుత్వ అధినేతను కోరారు.ఏంజెఎఫ్ నాయకులు హుస్సేన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎం జె ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్, దళిత ఉద్యమ



నాయకులు జెట్టి ధర్మరాజు నల్లగొండ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొడిదల రాము,సీనియర్ రిపోర్టర్ దళిత ఉద్యమక నాయకుడు వంగూరి జయశంకర్,భువనగిరి జిల్లాల అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్ ఊదరి శ్యాం,దళిత నాయకులు రాము, ఎం జె ఎఫ్ రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వనపర్తి, మహబూబ్నగర్,నాగర్ కర్నూల్ జిల్లాల మాదిగ జర్నలిస్ట్ ఫోరం నూతన కమిటీలను ఎన్నుకోవడం జరిగింది.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

● ప్రలోభాలకు తావులేని ఎన్నికల నిర్వహణకు ప్రజా ప్రతినిధులు, ఓటర్లు కృషి చేయాలి

● జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి.జనవరి 25:** సమాజంలో కులం వర్గం ప్రాంతం జాతి బేదాలు లేకుండా భారత రాజ్యాంగం ప్రకారం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం 14 వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని సమీకృత కలెక్టర్ కార్యాలయం నుండి పట్టణంలోని ప్రధాన కూడళ్ల గుండా జాతీయ పతాకాలు చేత భూమి బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కలెక్టర్ స్వయంగా బుల్లెట్ వాహనం నడుపుతూ ముందుకు సాగారు. ఈ ర్యాలీలో వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు తమ వాహనాలకు జాతీయ జెండాలు తగిలించి కలెక్టర్ వెంట ర్యాలీగా వెళ్లారు. అనంతరం తిరిగి కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని ఎన్నికల స్వీప్ ఆక్టివిటీపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. సమాజ నిర్మాణంలో భాగస్వాములు అయ్యేందుకు ప్రజాప్రతినిధులు ఓటర్లు డబ్బులకు ఆశపడకుండా నైతికతతో ఓటు వేసేలా ప్రయత్నించాలని కోరారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికారులందరూ తీవ్రంగా శ్రమించి శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా కృషి చేశారన్నారు. అలాగే ఎన్నికల నిర్వహణలో మీడియా పాత్ర కూడా చాలా ప్రశంసనీయమైందని రాబోయే ఎన్నికల్లో ఫేక్ వార్తల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని ఏదైనా తప్పుడు వార్త వస్తే వెంటనే ఖండించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలలో ఓటరు అవగాహన ఫోరం ఏర్పాటు చేయాలని నథింగ్ లైక్ ఓటింగ్.. ఐ ఓట్ ఫర్ షూర్ అనేది ఈసారి ఎన్నికల థీమ్ గా చదివి వినిపించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు సంచిత్ గంగ్వార్ (లోకల్ బాడీస్) ఎస్. తిరుపతిరావు (రెవెన్యూ) వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పీఠికను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలి



**నేటి ఫోకస్ న్యూస్ మిర్యాలగూడ జనవరి 25 :** ప్రజాస్వామ్యం మనగడ సాధించాలన్న ఎవరి హక్కులు విధులు వారు నెరవేర్చాలన్న రాజ్యాంగ పీఠిక ప్రతి ఒక్కరు చదివి గుర్తుంచుకోవాలని అప్పుడే ప్రజాస్వామ్యం మన కలుగుతుందని డాక్టర్ రాజు అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మిర్యాలగూడలోని మీనా ఇంజనీరింగ్ కళాశాలలో రాజ్యాంగం పైన విద్యార్థినిలకు ఉపన్యాసక పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భారత్ బచావో నల్గొండ జిల్లా అధ్యక్షులు ఉదయ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి రాజ్యాంగ పీఠికను క్షుణ్ణంగా అర్థం చేసుకున్నట్లయితే ప్రశ్నించే తత్వం పెరుగుతుందని అన్నారు. సమూహ రైటర్స్ పురం నాయకులు కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ 75 సంవత్సరాల గణతంత్ర దినోత్సవాన్ని పూర్తి చేసుకున్నప్పటికీ సమాజంలో ఆదాయ సమానతలు పేదరికం అలాగే ఉన్నాయని దీనికి అంతటికి కారణం రాజ్యాంగంలో పొందుపరిచిన అనేక అంశాలు సక్రమంగా అమలు కాకపోవడమే అన్నారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, మీనా కళాశాల ఇన్చార్జి వాణి, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అవసరాలకు తాత్కాలికంగా మూడు ఆధార్ కేంద్రాలు

● జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్



**నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జయశంకర్ జనవరి 25:** ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు అసౌకర్యం కలగకుండా జిల్లాలో తాత్కాలికంగా మూడు ఆధార్ కేంద్రాలను నేటి నుంచి అందుబాటులోకి తెచ్చినట్లు జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూల్ తాహసిల్దార్ కార్యాలయంలో కొనసాగుతున్న ఒక ఆధార్ కేంద్రం వద్ద అధిక సంఖ్యలో ప్రజలు ఆధార్ అప్డేషన్ కేవైసీ కోసం వస్తున్న రద్దీని దృష్టిలో ఉంచుకొని నాగర్ కర్నూల్ ఎంపీడీవో కార్యాలయం బిజినపల్లి తాహసిల్దార్ కార్యాలయం తాడూరు తాహసిల్దార్ కార్యాలయాల్లో ఈ నెల 31వ తేదీ వరకు తాత్కాలికంగా ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు. 31వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రత్యేక ఆధార్ కేంద్రాలు కొనసాగుతాయని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ఆయా ఆధార్ కేంద్రాల సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో కోరారు.

## ఐక్య పోరాటాలతోనే హక్కుల సాధన సాధ్యం...

● విద్యుత్ బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా తొర్రూరు డివిజన్ అధ్యక్షులు కే.బోజాలు, ఎస్.నర్సయ్య...

● 18వ రాష్ట్ర మహాసభకు బయలుదేరిన విద్యుత్ బిసి ఉద్యోగులు...



**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) జనవరి 25:** ఐక్య పోరాటాలతోనే తమ హక్కులను సాధించు కోవడం సాధ్యపడుతుందని ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉండాలని విద్యుత్ బిసి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కే.బోజాలు తొర్రూరు డివిజన్ అధ్యక్షులు సలుగు నర్సయ్య లు పిలుపునిచ్చారు. హైదరాబాదులోని ది ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఆడిటోరియంలోని విశ్వేశ్వరయ్య భవనంలో నిర్వహించే బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం 18వ రాష్ట్ర మహాసభకు తొర్రూరు డివిజన్ పరిధిలోని బీసీ విద్యుత్ ఉద్యోగులు గురువారం భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాదులో జరిగే రాష్ట్ర మహాసభకు ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య పాల్గొని బీసీ విద్యుత్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని అన్నారు. బీసీ విద్యుత్ ఉద్యోగులంతా ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకుందామని అన్నారు. రాష్ట్ర మహాసభకు వెళ్లిన వారిలో విద్యుత్ బిసి ఉద్యోగుల సంఘం తొర్రూర్ డివిజన్ కార్యదర్శి మెట్టు రామ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పి వంశీ, ఉపాధ్యక్షులు మత్స సునీల్, కోశాధికారి టి యాకన్న, సహాయ కార్యదర్శి కే అశోక్, మహిళా విభాగం సభ్యురాలు ఉమారాణి, సలహాదారులు డి కోటిలింగం తదితరులు ఉన్నారు...

## 18 సంవత్సరాల నిండిన ప్రతి ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి..

● తాహసిల్దార్ బి.వినోద్ కుమార్




**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) జనవరి 25:** నేషనల్ ఓటర్స్ డేను పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ విద్యార్థులచేత తొర్రూరు మండల తహసిల్దార్ బి వినోద్ కుమార్ 2024 థీమ్ నేను కచ్చితంగా ఓటు వేస్తాను నథింగ్ లైక్ ఓటింగ్ ఓట్ ఫర్ శుర్ ఈ థీమ్ అనే సందేశాన్ని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం స్కూలు విద్యార్థిని విద్యార్థుల చేత తొర్రూర్ పురవీధుల గుండా ర్యాలీగా జాతీయ ఓటరు దినోత్సవం 2024 నేను కచ్చితంగా ఓటు వేస్తాను నినాదాలు చేసుకుంటూ వెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్లు వేసే ఓట్లు ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్యంలో కీలక పాత్ర పోషిస్తాయని ఈ థీమ్ చెప్తుందన్నారు. పౌరుల ఓట్లు మాత్రమే స్థానిక ప్రాంతీయ జాతీయ స్థాయిలో ఎవరు అధికారాన్ని చేపట్టాలో నిర్దేశిస్తాయని తద్వారా దేశ విధానాలు దిశను నిర్దేశిస్తాయని కాలానుగుణంగా జనాభా అవసరాలు ఆకాంక్షలు మారుతున్నందున దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత ఓటింగ్ ప్రాముఖ్యతగా మారిందన్నారు. అందుకే యువతరం ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనే విధంగా దేశ నిర్మాణంలో భాగస్వాములు అయ్యేలా ప్రోత్సహించాలనేదే నేషనల్ ఓటర్స్ డే ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కట్ట స్వామి,హెల్త్ అసిస్టెంట్ రాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్, వార్డు ఆఫీసర్స్ పట్టాభి, కనకరాజు, ప్రభాకర్, రాము, రేణుక, బిల్ కలెక్టర్లు వెంకన్న, ప్రశాంత్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు తండాలో బోరు వేయించిన ఏర్వ సాయి యాదవ్



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస యాదవ్ జనవరి 25:** వనపర్తి పట్టణానికి చెందిన యువ నాయకుడు ఏర్వ సాయి యాదవ్ చిట్యాల తూర్పు తండాలో అభయ ఆంజనేయస్వామి ఆలయ సౌకర్యంతో పాటు గ్రామస్తులకు నీటి వసతి కల్పించేందుకు తన సొంత నిధులతో బోరు వేయించాడు. తండా కు చెందిన కొందరు యువకులు బోరు వేయించాలని సాయి యాదవ్ ను కోరగా ఆయన వెంటనే స్పందిస్తూ గురువారం తండాకు వెళ్లి బోరు వేయించాడు. దీంతో అడిగిందే తడవుగా సాయి యాదవ్ స్పందించి ఆలయ ప్రాంగణంలో బోరు వేయించడం వల్ల ఆలయానికి వచ్చే భక్తులతో పాటు తండావాసులకు మంచినీటి వసతి సౌకర్యం ఏర్పడిందని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు సాయి యాదవ్ చేస్తున్న సామాజిక సేవను గుర్తిస్తూ ఆయనకు తండావాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తండా సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, తిరుపతి లక్ష్మీనారాయణ హనుమంత్ గోపాల్ బాలు ఠాకూర్ లింబియా లోక్యా రమేష్ యూత్ సభ్యులు రాయుడు వెంకటేష్ అరుణ్ బాల శివ రాజా కురుమూర్తి శ్రీకాంత్ రవి నరేష్ శ్రీను బంజారా క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ నాయక్ ఎస్బివై సభ్యులు వినోద్ కుమార్ సురేష్ నాయుడు నిఖిల్ సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుప్పట్లు, నిత్యావసర వస్తువుల పంపిణీ

**మరిపెడ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 25:** మండల కేంద్రం లోని నీలికుర్తి గ్రామంలో ప్రాధమిక,భజన తండ ప్రాధమిక పాఠశాల విద్యార్థులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ ఖమ్మం అద్వర్యం లో దుప్పట్లు,నిత్యావసర వస్తువులను అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో గ్రామా సర్పంచ్ శ్రీనివాస్ రావు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుల,పాఠశాల ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.



# దేవర సినిమాపై పెరుగుతున్న అంచనాలు

## జాన్వీకి తెలుగులో తొలి సినిమా





జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'దేవర' కొరటాల శివ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. 'జనతా గ్యారేజ్' బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తున్న ఈ సినిమాపై భారీగా అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి విడుదలైన పోస్టర్లు, టీజర్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటున్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఓ క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమాలో ఎన్టీఆర్ సరికొత్త గెటప్ లో కనిపించనున్నట్లు తెలుస్తోంది. గతంలో ఎప్పుడూ లేనంత రఫ్‌లుక్‌లో కనిపించబోతున్నారట. మాస్ లుక్ తో అందరినీ ఆశ్చర్యపరిచే అవకాశం ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. అంతేకాదు, తారక్ రోల్ కు సంబంధించి ఓ కీలక ట్విస్ట్ ఉండబోతు న్నట్లు తెలుస్తోంది. ఆ ట్విస్ట్ సినిమా మొత్తానికి హైలెట్ గా నిలవబోతున్నట్లు సమాచారం. అటు త్వరలోనే ఈ మూవీకి సంబంధించి స్పెషల్ వీడియో గ్లింప్స్ రిలీజ్ కాబోతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇటు 'దేవర' సినిమా వేసవి కానుకగా ఏప్రిల్ 5న విడుదల అవుతుందని అందరూ భావిచారు. కానీ, తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా విడుదల వాయిదా పడినట్లు తెలుస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ ఇంకా కంప్లీట్ కాలేదు. రీసెంట్ గా ఈ సినిమాలో విలన్ రోల్ పోషిస్తున్న సైఫ్ అలీ ఖాన్ గాయపడ్డారు. ఆయన పార్ట్ షూటింగ్ పెండింగ్‌లోనే ఉంది. అటు ఈ సినిమాకు పాటలు, నేపథ్య సంగీతాన్ని అందించేందుకు మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవి చందర్ చాలా టైమ్ తీసుకుంటున్నారట. అటు ఏపీ అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ లోనే జరిగే అవకాశం ఉంది. మొత్తంగా పలు కారణాలతో ఈ సినిమా సమ్మర్ బరి నుంచి తప్పుకోబోతోంది. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా గురించి జాన్వీ రీసెంట్ గా కీలక విషయాలు వెల్లడించింది. 'నేను ఇప్పటి వరకు నటించిన సినిమాలు ఒక ఎత్తు, 'దేవర' సినిమా మరోఎత్తు. ఇప్పటి వరకు నేను నటించిన సినిమాలు ఓ వర్క్ షాప్ లా పనికి వచ్చాయి. ఈ సినిమాతో నాలోని నటిని పూర్తి స్థాయిలో చూడబోతున్నారు. ఈ సినిమా కోసం చాలా కష్టపడుతున్నాం. ఈ సినిమా అనుభవాలను బేస్ చేసుకుని నా సినీ కెరీర్ ను నిర్మించుకునే ప్రయత్నం చేస్తాను' అని చెప్పింది. భారతదేశంలోని తీర ప్రాంతాల కథ నేపథ్యంలో రెండు భాగాలుగా ఈ సినిమా తెరకెక్కుతోంది. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, ఆర్ రత్నవేలు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. మొదటి పార్ట్‌ను ఏప్రిల్ 5న విడుదల చేయాలనుకున్నారు. అయితే విజువల్ ఎఫెక్ట్స్ పనులు, విలన పాత్రధారి సైఫ్ అలీఖాన్ గాయపడటం తదితర కారణాలతో సినిమాని వాయిదా వేయాలనే నిర్ణయానికి చిత్రబృందం వచ్చినట్లు తెలుస్తోంది. గతంలో ఎప్పుడూ లేనంత రఫ్ లుక్‌లో తారక్ కనిపించబోతున్నారని తెలుస్తోంది. అంతేకాదు ఎన్టీఆర్ రోల్‌కు సంబంధించి ఓ కీలక ట్విస్ట్ ఉండబోతున్నటు నెట్టింట వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఆ ట్విస్ట్ సినిమా మొత్తానికి హైలెట్‌గా నిలవబోతున్నట్లు సమాచారం. త్వరలోనే ఆ లుక్‌కు సంబంధించిన గ్లింప్స్ వదలబోతున్నారట. ఈ విషయం విన్న తారక్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. సుధాకర్ మిక్కిలినేని, కొసరాజు హరికృష్ణ నిర్మిస్తున్నారు. కళ్యాణ్‌రామ్ సమర్పకులు.

# ప్రశాంత్ వర్మ తదుపరి సినిమా అధీర

ప్రశాంత్ వర్మ.. ఇప్పుడిది పేరు కాదు ఒక బ్రాండ్. తీసింది నాలుగు సినిమాలు మాత్రమే. కానీ, ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యకమైన గుర్తింపును తెచ్చుకున్నాడు ఈ దర్శకుడు. ఇటీవల ఈ దర్శకుడి నుండి వచ్చిన మూవీ హనుమాన్. సూపర్ హీరో కాన్సెప్ట్ తో హనుమంతుని బ్యాక్డ్రాప్ లో వచ్చిన ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా వసూళ్ల వర్షం కురిపిస్తోంది. విడుదలైన 13 రోజుల్లోనే ఏకంగా రూ.230 కోట్లకు పైగా వసూళు రాబట్టి సరికొత్త రికార్డ్స్ క్రియేట్ చేసింది. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా ఇప్పటికే సూపర్ కలెక్షన్స్ రాబడుతూ దూసుకుపోతోంది. దీంతో ప్రశాంత్ వర్మ నుండి వస్తున్న తదుపరి సినిమాపై అంచనాలు భారీగా పెరిగిపోతున్నాయి. అంతేకాదు.. హనుమాన్ తరువాత ప్రశాంత్ ఎలాంటి సినిమా చేస్తున్నాడు? మళ్ళీ సూపర్ హీరో కాన్సెప్ట్ తోనే వస్తున్నాడా? అలా అయితే ఈసారి వస్తున్న సూపర్ హీరో ఎవరు? ఆ సినిమాలో హీరోగా ఎవరు చేస్తున్నారు? అంటూ తెగ సర్చింగ్ చేస్తున్నారు నెటిజన్స్. ఇక ప్రస్తుతం ఉన్న సమాచారం మేరకు.. ప్రశాంత్ వర్మ తరువాత సినిమాను కూడా సూపర్ హీరో కాన్సెప్ట్ తోనే తీయబోతున్నారట. ఆల్రెడీ ఈ సినిమాకు సంబందించిన అధికారిక ప్రకటన చాలా రోజుల కృతమే వచ్చింది. ఇంట్రో వీడియో కూడా రిలీజ్ అయ్యింది. ఆ సినిమానే అధీర. ఈ సినిమాతో ప్రముఖ నిర్మాత డీవీవీ దానయ్య కొడుకు కళ్యాణ్ దాసరి హీరోగా పరిచయం అవుతున్నారు. అధీర సినిమా కోసం లైట్‌ను సూపర్ హీరో పవర్ గా తీసుకోనున్నారు ప్రశాంత్ వర్మ. తనకున్న లైటింగ్ పవర్ తో ఆ సూపర్ హీరో ఎం చేశాడు అనేది అధీర కథ. ఈ సినిమాకు సంబందించిన ఇప్పటికే షూటింగ్ మెదలైందని ప్రశాంత్ చెప్పారు. ఇక అధీర కి సంబంధించిన ఇంట్రో వీడియో చేశాక..ఈ సినిమా కూడా హనుమాన్ రేంజ్ లో ఆడియన్స్ ను మెస్మరైజ్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ సినిమా 2024 ఇయర్ ఎండింగ్ లో వచ్చే అవకాశం ఉంది. మరి మాములు బ్జడెట్ తోనే హనుమాన్ లాంటి గొప్ప సినిమా తీసిన ప్రశాంత్.. ఇప్పుడు ఏ రేంజ్ సినిమా తీస్తాడో అని ఆడియన్స్ ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు.



# నానితో బలగం వేణు సినిమా







బలగం సినిమాతో అనూహ్య విజయాన్ని అందుకున్న జబర్దస్త్ వేణు ఇండస్ట్రీ మొత్తాన్ని ఒక్కసారిగా తనవైపుకు తిప్పుకున్నాడు. దాంతో జబర్దస్త్ వేణు కాస్త బలగం వేణుగా మారిపోయాడు. వేణు తన తరువాతి సినిమా కోసం నేచురల్ స్టార్ నానిని సెలెక్ట్ చేసుకున్నాడని టాక్. ఈ కాంబోని టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు సెట్ చేశారని తెలుస్తోంది. ఇప్పటికే ఈ ప్రాజెక్టు కు సంబందించిన కథ చర్చలు పూర్తవగా.. నేరేషన్ కూడా కంప్లీట్ అయినట్లు సమాచారం. వేణు తన కెరీర్ ఫస్ట్ ఫిల్మ్ తోనే సినీ ఇండస్ట్రీని తనవైపు తిప్పుకున్నాడు. ప్రేక్షకులకు తన సహజ నటనతో దగ్గరైన నానితో..ఎలాంటి కథతో వస్తున్నాడనే ఉత్కంఠ కలుగుతోంది. ఇప్పుడు ఈ న్యాచురల్ కాంబో నుంచి ఆసక్తికర లీక్ బయటికి వచ్చింది. అదేంటంటే, ఈ సినిమా తెలంగాణ పల్లెటూరిలో జరిగే ఓ పీరియాడికల్ లవ్ స్టోరీ అని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. నాని కెరీర్‌లో ఇదివరకే శ్యామ్ సింగరాయ్‌తో పీరియాడిక్ కాన్సెప్ట్ టచ్ చేశాడు. ఇప్పుడు మళ్లీ నానితో కొత్తగా తెలంగాణ లవ్ స్టోరీతో..బలగం వేణు తనదైన పాత కాలానికి..ప్రేమలు హత్తుకునే సామ్రాజ్యానికి తీసుకెళు_తున్నాడు. త్వరలో ఈ సినిమా నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఇటీవలే నాని హాయ్ నాన్న సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఫాదర్ అండ్ డాటర్ ఎమోషనల్ కాన్సెప్ట్ తో వచ్చిన ఈ సినిమా డీసెంట్ హిట్ గా నిలిచింది. ప్రస్తుతం వివేక్ ఆత్రేయ డైరెక్షన్ లో సరిపోదా శనివారం మూవీలో నటిస్తున్నాడు.

# విశాల్ రత్నం మూవీ విడుదలకు సిద్ధం

తమిళ హీరో విశాల్‌కు తెలుగులో కూడా మంచి మార్కెట్ ఉంది. ఆయన సినిమాలను తెలుగు ప్రేక్షకులు కూడా ఇష్టపడతారు. కారణం ఆయన తెలుగు నటుడే కావడం. కాకపోతే.. తమిళ ఇండస్ట్రీలో సెటిల్ అయ్యారు. అందుకే విశాల్ సినిమా కోసం తెలుగు ఆడియన్స్ కూడా ఎదురుచూస్తూ ఉంటారు. ఆయన హీరోగా వస్తున్న లేటెస్ట్ మూవీ రత్నం. మాస్ అండ్ యాక్షన్ చిత్రాల దర్శకుడు హరి ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. అవుట్ అండ్ అవుట్ మాస్ కంటెంట్ వస్తున్న ఈ మూవీ నుండి ఇప్పటికే విడుదలైన టీజర్ ఆడియన్స్ ను విపరీతంగా ఆకట్టుకుంది. దీంతో ఈ సినిమా రిలీజ్ కోసం ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. అయితే తాజాగా ఈ సినిమా రిలీజ్ పై క్లారిటీ ఇచ్చారు మేకర్స్. రత్నం సినిమా ఏప్రిల్ 26న థియేటర్స్ లోకి రానున్నట్లు అధికారిక ప్రకటన చేశారు. దీంతో విశాల్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. సమ్మర్ లో విశాల్ మాస్ సంభవం చూడబోతున్నారు అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ సినిమాకు రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్న ఈ సినిమాకు సంబందించిన ప్రమోషన్ పనులు కూడా త్వరలోనే మొదలుకానున్నాయి. వాటిలో భాగంగా.. ముందుగా రత్నం టీజర్ రిలీజ్ చేసి, ఆతరువాత వరుసగా సాంగ్స్ రిలీజ్ చేసి సినిమాపై హైప్ క్రియేట్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఇక విశాల్ నుండి వచ్చిన గత చిత్ర మార్క్ ఆంటోనీ బాక్సాఫీస్ దగ్గర మంచి విజయం సాధించింది. దీంతో రత్నం సినిమాపై అంచనాలు క్రియేట్ అవుతున్నాయి. అలాగే సినిమా కూడా ఉంటుందని, ఖచ్చితంగా విశాల్ కెరీర్ లో మరో బ్లాక్ బస్టర్ కన్ఫర్మ్ అంటూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు ఫ్యాన్స్. మరి నిజంగా ఈ సినిమా విశాల్ కు మరో హిట్టు అందిస్తుందా అనేది తెలియాలంటే మరో రెండు నెలల ఆగాల్సిందే.




# శరవేగంగా బాలయ్య సినిమా చిత్రీకరణ

నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. ఇప్పటికే వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి సినిమాలతో వరుస బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకున్న బాలయ్య..తన తరువాత సినిమా పవర్ ఫుల్ యాక్షన్ ఎంట్టంల్గ÷నర్ ఎన్‌బికె 109 అనే వర్కింగ్ టైటిల్ తో వస్తున్నారు. వాల్తేరు వీరయ్యతో బిగ్గెస్ట్ హిట్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఇటీవలే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలైంది. మొదటిసారి బాబీ బాలయ్య ఊరమాస్ కాంబోలో సినిమా రాబోతుండడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ మూవీలో 'యానిమల్'తో మెప్పించిన బాబీడియోల్ ఇందులో విలన్‌గా నటిస్తున్నాడు. ఇటీవలే తను ఈ మూవీ షూటింగ్‌లో జాయిన్ అయ్యాడు. బాలకృష్ణ, బాబీడియోల్ మధ్య వచ్చే యాక్షన్ సీన్స్ పోటాపోటీగా ఉండబోతున్నాయని తెలుస్తోంది. ప్రస్తుతం ఎలాంటి ప్రచారం లేకుండా సైలెంట్‌గా షూటింగ్ కానిచ్చేస్తున్న మేకర్స్..రిలీజ్ డేట్ విషయంలోనూ ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చారట. ఈ సినిమా మొదలు పె÷-టటె ముందు దసరాకి రిలీజ్ చేయాలని ఫిక్స్ అయ్యారు. కానీ ఈ సినిమా మే లేదా జూన్ నెలలో రిలీజ్ చేయాలని మేకర్స్ భావిస్తున్నట్టు తెలుస్తోంది. కాగా ఈ సినిమా షూటింగ్ వీలైనంత త్వరగా పూర్తిచేసి జూన్ లో రిలీజ్ చేసేందుకు షూటింగ్ శరవేగంగా జరిగేలా ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రం రిలీజ్ విషయంపై..త్వరలో మేకర్స్ అధికారికంగా ప్రకటించే అవకాశం కనిపిస్తుంది.

